ఎండలు షురూ

కులకచర్ల, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలో గత రెండు రోజులుగా ఎండలు అధికమయ్యాయి. శుక్రవారం పలు గ్రామాల్లో 34.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. దీంతో వాహనదారులు, పాదచారులు, వ్యవసాయ కూలీలు, ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజులుగా ఎండలు తీవ్రమయ్యాయి. ప్రజలు దాహార్తి తీర్చుకునేందుకు వాటర్ బాటిళ్ల కొనుగోలు చేస్తున్నారు. కూలర్లు, ఫ్యాన్‌లకు డిమాండ్ పెరిగింది.



విద్యార్థులతో మాట్లాడుతున్న సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

విద్యార్థులు బాగా చదవాలి

- సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్
- కొత్తగడి సాంఘిక సంక్షేమ గురుకులం తనిఖీ

వికారాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అన్నారు. శుక్రవారం రాత్రి వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతో మాట్లాడారు. యోగక్షేమాలు, ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. భోజనం, రోజువారి దినచర్యపై ఆరా తీశారు. హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు బాగున్నాయా? కొత్త మెనూ ప్రకారం భోజనం ఎలా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట గది, డార్మిటరీ, స్టోర్ రూమ్, బియ్యం, కూరగాయలు, వంట శాలను పరిశీలించారు. రోజువారి మెనూ చార్ట్‌ను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజన విషయంలో రుచి, శుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. వారు ఉండే గదులు, క్లాస్‌రూమ్‌లను పరిశీలించారు. మంచిగా చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. అదేవిధంగా చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. యూనిఫామ్ ఎన్ని జతలు ఇస్తున్నారని.. ఇంకా ఏమైనా కావాలా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, డీఆర్డీవో వాసుచంద్ర, ప్రిన్సిపాల్ సాయిలత, సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం వివరాలు పక్కాగా నమోదు చేయాలి

తాండూరు రూరల్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం వివరాలు పక్కాగా నమోదు చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి అన్నారు. శుక్రవారం తాండూరు, యాలాల మండలాల పరిధి రాంపూర్, గోపన్‌పల్లి, ఐనెల్లి, తిమ్మాయిపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. చిన్నారులతో మాట్లాడుతూ అన్నం, గుడ్లు పెడుతున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక సామర్థ్యంపై చిన్నారులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఉమాహారతి మాట్లాడుతూ ఈనెల 21 నుంచి పిల్లలకు ఫేస్ క్యాప్చర్ ద్వారా పౌష్టికాహారం అందజేస్తామని చెప్పారు. 7నెలల నుంచి 3 ఏళ్ల వయసున్న వారికి బాలామృతం, గుడ్లు అందజేయాలన్నారు. పోషణ్ ట్రాకర్ పేరుతో ప్రత్యేక యాప్ రూపొందించినట్లు తెలిపారు. అలాగే పిల్లల ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. పౌష్టికాహారం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అసిస్టెంట్ సీడీపీవో శ్రీలక్ష్మి, సూపర్‌వైజర్లు, టీచర్లున్నారు.

ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలని.. వాటి సాధనకు నిరంతరం శ్రమించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. పట్టణంలోని అనంతగిరిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం రాత్రి నిద్ర చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసి రోజువారి దినచర్యపై ఆరా తీవారు. హాస్టల్ పరిసరాలను, వంటశాల, మరుగుదొడ్లను, తాగునీటి సంపును పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. భోజన విషయంలో రుచి, శుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు ఉండే గదులు, క్లాస్ రూమ్‌లను పరిశీలించారు. ఇష్టంతో కష్టపడి చదవాలని, తల్లిదండ్రులకు, గురువులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. శుక్రవారం ఉదయం విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసి రుచికరమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. వార్డెన్‌లు తప్పనిసరిగా హాస్టల్‌లోనే ఉండాలన్నారు. హాస్టల్ వార్డెన్ కృష్ణకుమార్, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య, స్నాక్స్ కోసం మంజూరైన నిధులు

జిల్లా	విద్యార్థులు	నిధులు (రూ.లలో)
రంగారెడ్డి	9,814	55,93,980
మేడ్చల్	5,707	32,52,990
వికారాబాద్	5,596	31,89,720
మొత్తం	21,117	1,20,36,690



సాయంత్రం స్నాక్స్!

స్టడీ అవర్‌లో టెన్త్ విద్యార్థులకు అందజేత

- రూ.1.20 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 ఖర్చు
- అర్ధాకలి చదువులకు స్వస్తి
- 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ చర్యలు

ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 21,117 మంది విద్యార్థులకు రూ.1.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఒక్కో విద్యార్థిపై రోజుకు రూ.15 ఖర్చు చేయనున్నారు. ఈ ఏడాది టెన్త్ క్లాస్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వెనుకబడిన వారికి సబ్జెక్టుల్లో సందేహాలను నివృత్తి చేస్తోంది. చదువుల్లో అలసట చెందకుండా విద్యార్థులకు రోజుకో రకం స్నాక్స్ అందించనున్నారు.



వికారాబాద్ మేడ్చల్ ప్రతినిధి/మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నాయి. ఇప్పటికే విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఈ క్రమంలోనే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఇక వారికి ఇప్పటికే మధ్యాహ్న భోజనం అందిస్తుండగా ఇక నుంచి స్పెషల్ క్లాసులకు హాజరయ్యే విద్యార్థులకు సాయంత్రం వేళ స్నాక్స్ అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 21,117 మంది విద్యార్థులకు రూ.1.20 కోట్ల నిధులు

మిగతా 6వ పేజీలో...

మెనూ ఇదే.. (రోజుకో రకం)

ఉడకబెట్టిన పెసర్లు, బబ్బర్లు, సెనగలు, పల్లీపట్టీలు చిరు ధాన్యాలతో చేసిన బిస్కెట్లు, ఉల్లిపాయ పకోడి



రూ.55.93 లక్షలు మంజూరయ్యాయి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం వేళలో స్నాక్స్ ఇచ్చేందుకు 38 రోజులకుగాను 9,814 మంది విద్యార్థులకు రూ. 55,93,980 నిధులు మంజూరయ్యాయి. పిల్లలకు స్నాక్స్ ఇవ్వడం వల్ల కొంత ఓపిగ్గా చదువుకుంటున్నారు. చదువుపై దృష్టి పెడుతున్నారు.

సుశీందర్‌రావు, రంగారెడ్డి జిల్లా విద్యాధికారి

ఆడబిడ్డలపై ఆగని అఘాయిత్యాలు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కీచకుల దురాగతాలు

"మన జన్మలకు కారణమై... మన రక్తం పంచుకొని.. మన జీవితాల్లో సగభాగమైన ఆడవాళ్ల మీద నీచాతి నీచంగా... క్రూరాతి క్రూరంగా అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఆడవాళ్లు బయటకు వెళ్తే తిరిగి వచ్చే వరకూ భయంభయంగా.. బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి. ఆడపిల్లలు బయటకు వస్తే చాలు సందుల్లో... రోడ్లలోనూ... బస్టాపుల్లోనూ... రెస్టారెంట్లలోనూ... కాలేజీల్లోనూ ఎక్కడ పడితే అక్కడ కామంతో చూస్తున్న కొన్ని వేల కళ్ల మధ్యలో నుంచి నడవాల్సిన దుస్థితి".. ఇది ఓ సినిమాలోని క్లైమాక్స్‌లో హీరో చెప్పే డైలాగ్. ప్రస్తుత పరిస్థితులకు ఇది అద్దం పడుతుంది. చిన్న పిల్లల నుంచి పండు ముసలివాళ్ల వరకు సమాజంలో సేఫ్టీ లేకుండా పోయింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో శుక్రవారం ఒక్కరోజే మూడు పోక్సో కేసులు నమోదు కావడం ఇందుకు నిదర్శనం.

- ఒకేరోజు మూడు పోక్సో కేసులు నమోదు
- మూడుచోట్ల చిన్నారులపై అఘాయిత్యాలు
- మైనర్ బాలిక కిడ్నాప్.. సామూహిక అత్యాచారం
- ఫిర్యాదు చేసేందుకు వచ్చిన యువతిని లొంగదీసుకున్న కానిస్టేబుల్



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : ఆడపిల్లలపై అత్యాచారాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పకడ్బందీగా చట్టాలు ఎన్ని తీసుకొచ్చినా అఘాయిత్యాలు ఆగడం లేదు. ఉమ్మడి రంగారెడ్డిజిల్లాలో ఒకేరోజు వేర్వేరు చోట్ల నాలుగు అత్యాచార కేసులు నమోదయ్యాయి. ఇందులో మూడు ఘటనల్లో కొందరు కీచకులు ముక్కుపచ్చలారని చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడ్డారు. వికారాబాద్ జిల్లా మూడో తరగతి చదువుతున్న బాలికపై వరుసకు మామ అయిన వ్యక్తి అత్యాచారం చేశాడు. జిల్లా పరిధిలోని ఓ గ్రామానికి చెందిన జంగయ్య అనే

మిగతా 7వ పేజీలో...



డీఆర్డీవో ఆధ్వర్యంలో జాబ్ మేళాలు

మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రయివేటు రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా నేడు(శనివారం) శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో, 10న మేడ్చల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాంబశివరావు తెలిపారు. ఈ జాబ్ మేళాలు ఉదయం 10.30 గంటలకు ప్రారంభమౌతాయని తెలిపారు. అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ప్రయివేటు లిమిటెడ్, జియె టెక్నాలజీస్, జీవీకే సిపేట్, చర్లపల్లి నిర్మాన్, త్రెడ్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని తెలిపారు. 18 నుంచి 30 ఏళ్ల లోపు వయసు గల అభ్యర్థులుర పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.

మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని.. తద్వారా వ్యవస్థ అంతా ఆరోగ్యంగా ఉంటుందని మేడ్చల్-మల్కాజిగిరి అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రొమ్ము, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌పై నిర్వహించిన హెల్త్ క్యాంప్‌ను అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా ఉద్యోగులు, ఇంటి పనులు, కార్యాలయ విధుల్లో నిమగ్నమై తమ ఆరోగ్యం పట్ల కొంత నిర్లక్ష్యం వహిస్తారని, ముఖ్యంగా వారికోసం ఈ మెడికల్ క్యాంపు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. క్యాంపులో 224 మంది ఉద్యోగులు పాల్గొనగా 448 మందివి రక్త నమూనాలు తీసుకున్నారు. 61 మందికి సర్వైకల్, 124 మందికి ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి రఘునాథస్వామి, డీఆర్వో హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు

విద్యార్థులు పారాలీగల్ వలంటీర్లుగా పనిచేయాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాదులు

వికారాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): సమాజంలో విద్యార్థులు పారాలీగల్ వలంటీర్లుగా పనిచేయాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ న్యాయవాదులు వెంకటేశ్, రాములు, శ్రీనివాస్‌లు సూచించారు. శుక్రవారం వికారాబాద్ డైట్ కళాశాలలో చట్టాలపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో డ్రగ్స్ వినియోగం.. పర్యవసానాల గురించి ప్రతీ విద్యార్థి తెలుసుకోవాలన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన తరువాత కోర్టులో జడ్జిమెంట్ వచ్చేవరకు జరిగే విధివిధానాలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు పారాలీగల్ వలంటీర్లుగా సేవలందించడం ద్వారా సమాజానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇక్కడ తెలుసుకున్న సమాచారాన్ని తమ తమ గ్రామాల్లో, ఇరుగు పొరుగు వారితో పంచుకొని అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

లగచర్లలో భూ సర్వే పూర్తి

- సర్వే చేయొద్దంటూ ప్లకార్డులతో నిరసన తెలిపిన రోటిబండ తండా మహిళలు

దుద్యాల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం లగచర్ల, పోలెపల్లి, హకీంపేట్, పులిచర్లకుంట, రోటిబండ తండాల్లో ప్రభుత్వం ఇటీవల 1177 ఎకరాల 35 గుంటలు సేకరించాలని నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే హకీంపేట్, పోలెపల్లిలో సర్వే పూర్తికాగా.. 469.64 ఎకరాల అసైన్డ్ భూములను అధికారులు సర్వే చేసి సేకరించారు. అయితే, మరోమారు శుక్రవారం లగచర్లలో 53 ఎకరాలు, రోటిబండ తండాలో 17 ఎకరాలు, పులిచర్ల కుంట తండాలో 40 ఎకరాలకు సంబంధించి భూ సర్వే చేపట్టారు. అంతకు ముందు తహసీల్దార్ కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో 4బృందాలుగా ఏర్పడి సిబ్బందికి రైతులు చూపించే హద్దులు, పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే, రోటిబండ తండాలో రైతులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తేయాలని, ఎస్టీల భూముల సర్వే చేయరాదని, తండాకు చుట్టూ కిలోమీటరు వరకు సర్వే నిర్వహించొద్దని, ఇండస్ట్రియల్ కారిడార్‌కు భూములు ఇచ్చేది లేదని రోటిబండ తండాలో మహిళలు ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు, అధికారులు వారికి నచ్చజెప్పి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు మధ్య సర్వే నిర్వహించారు. సర్వేపూర్తయినట్లు రైతుల నుంచి అధికారులు సంతకాలు సేకరించారు. లగచర్ల శివారులోని 102, 117, 120, 121 సర్వే నెంబర్లలో గల 110 ఎకరాల 32 గుంటల అసైన్డ్ భూములకు సంబంధించి హద్దులు నిర్ణయించి సర్వే పూర్తి చేసినట్లు తహసీల్దార్ కిషన్‌నాయక్ తెలిపారు.



రోటిబండ తండాలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

200 మందికి పైగా పోలీసు బందోబస్తు

లగచర్లలో కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడి నేపథ్యంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. నలుగురు సీఐలు, 8 మంది ఎస్సైలతో పాటు 200 మందికిపైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.



బయో మైనింగ్ పనులను పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రావు

వందశాతం పన్నులు వసూలు చేయాలి

- స్టేట్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు
- తూంకుంట మున్సిపల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

శామీర్‌పేట, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): నిర్లక్ష్యం చేయకుండా, బాధ్యతగా మార్చినెల 30 లోపు వందశాతం పన్నులు వసూలు చేయాలని స్టేట్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న చెత్త డంపింగ్ వద్ద నిర్వహిస్తున్న బయో మైనింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బయో మైనింగ్ పనుల పట్ల ఆరా తీసి నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా నిర్వర్తించాలని, విధుల నిర్లక్ష్యంలో సహించేది లేదని.. కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. వంద శాతం పన్నులు వసూలు చేసే పద్ధతులపై బిల్ కలెక్టర్లకు, వార్డు ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీత, మేనేజర్ శ్రవణ్‌కుమార్ ఉన్నారు.

'కీసరగుట్ట' ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకం

- 14 మందితో ఏడాది కాలానికి..
- ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ పిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్

కీసర, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవ క్షేత్రమైన కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యార్ శుక్రవారం ఉత ర్వులు జారీ చేశారు. జూపల్లి సాయిలు, నల్లా మధుసూదన్‌రెడ్డి, కె.క్రిష్టారెడ్డి, పోచబోయిన రాజు, రెడ్డబోయిన ప్రవీణ్, మొర్గు ముత్యాలు, దుండిగల్ల ప్రసాద్ గౌడ్, సామల అమరేందర్, నల్లోల కుమార్, కందాడి రాజిరెడ్డి, నగ్గ అనిత, రాపోలు శంకరయ్య, పాముకుంట్ల ప్రభాకర్ గౌడ్, ఎక్స్-అఫీషియో సభ్యులుగా ప్రధాన అర్చ కులు బలరాంశర్మతో పాటు 14మందితో ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, వారు ఏడాది పాటు తమ తమ పదవిలో కొనసాగుతారని అధికారులు తెలిపారు.

వైభవంగా ఆలయ బ్రహ్మోత్సవాలు


విగ్రహాల ఊరేగింపులో భక్తుల కోలాటం

తలకొండపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్ర జ్యోతి): మండల పరిధిలోని వెల్జాల వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమ య్యాయి. ఐదు రోజులపాటు నిర్వ హించే వేడుకలకు తలకొండపల్లి, మిడ్జిల్, కేశంపేట, ఊర్కొండపేట్, ఆమ నగల్లు, కడ్తాల మండలాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. తొలిరోజు శుక్రవారం తెల్లవారుజా మున సుప్రభాత సేవతో స్వామివారికి మేలుకొలుపు పాడారు. అనంతరం స్వామి ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రా లతో అలంకరించి ఆలయ ప్రధాన ధర్మ కర్త గూడ యాదగిరి నృసింహశర్మ, నిర్వాహకులు గూడ శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో గణపతి పూజ, అఖండ దీపారాధన, లక్ష పుష్పార్చన, ప్రదోశ పూ జ, స్వస్తి వాచనం, గోపూజ, అభిషేకా లు నిర్వహించారు. భక్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సీల్ శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ అంబాజీ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కూన రవి, మాజీ సర్పంచ్ సీఎ ల్ సంగీత, నాయకులు ఆరిఫ్, వెంక టొరెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

సాయంత్రం స్నాక్స్!

(5వ పేజీ తరువాయి)

మంజూరు చేసింది. ఒక్కో విద్యార్థిపై రోజుకు రూ.15 ఖర్చు చేయను న్నారు. టెన్త్ వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా జిల్లా విద్యా శాఖ చర్యలు తీసుకుంటుంది. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వ హిస్తూ చదువుల్లో వెనుకబడిన విద్యార్థులకు సబ్జెక్టుల్లో సందేహాలను నివృత్తి చేస్తున్నారు. గత ఏడాది నవంబరు నుంచి ఉదయం, జనవరి నుంచి ఉదయం సాయంత్రం రెండు పూటలు గంట పాటు ప్రత్యేక తర గతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటలకే బడికి వచ్చే విద్యార్థులు నీరసించి పోతున్నారు. ఈనేపథ్యంలో ఈనెల ఒకటో తేదీ నుంచి ప్రభు త్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించాలని ప్రధానోపాధ్యాయులకు సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లాలో 38 రోజులకు 9,814 మంది విద్యార్థులకు రూ.55,93,980 నిధులు మంజూరు చేసింది. కాగా, మేడ్చల్ జిల్లాలో 5,707 మంది విద్యార్థులకు రూ. 32,52,990 మంజూరు చేసింది. అదేవిధంగా వికారాబాద్ జిల్లాలో 5,596 మంది విద్యార్థులకు రూ. 31,89,720 మంజూరు చేసింది. ఈ నిధులతో పదో తరగతి పరీక్షల సమయం వరకు స్నాక్స్ ఇవ్వనున్నారు. ఈ స్నాక్స్ మధ్యాహ్న భోజన నిర్వాహకులతోనే తయారు చేయించాలని నిర్ణయించారు. కాగా, ఒక్కో విద్యార్థికి నిత్యం రూ.15 ఖర్చు చేయనున్నారు.

ఈవినింగ్ స్నాక్స్ ఇస్తున్నారు



రోజూ ఉదయమే పాఠశాలకు వెళుతున్నాం. సా యంత్రం వరకూ బడిలోనే ఉండాల్సి వస్తుంది. టీ చర్లు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారు. సాయం త్రం ఆకలి వేస్తుంది. స్నాక్స్ ఇస్తున్నారు.

- అక్షర, చిన్నతూండ్ల ఉన్నత పాఠశాల

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన రైతులు


ప్రవీణ్‌కుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న రైతులు

కొడంగల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, జర్నలిస్టు శంకర్‌గౌడ్‌ను కొడంగల్ మండలం లోని అప్పాయిపల్లి సర్వేనెంబర్ 19లోని పలువురు రైతులు కలిశారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి ప్రభుత్వం మెడికల్, వెట ర్నరీ కళాశాలల కోసం సేకరించిన భూముల రైతులకు ఎకరాకు రూ.10 లక్షలు, 125 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇంది రమ్మ ఇల్లు, రైతులపై పెట్టిన కేసులు ఎత్తేస్తామని హామీ ఇవ్వడంతో స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయితే, సర్వే నెంబర్ 19లో గల రైతులు ఎరన్‌పల్లి శ్రీనివాస్, అగ్గనూర్ మల్లప్ప, అమ్మ తప్ప, పిల్లకళ్ల ఆశమ్మ, దుబ్బ బసప్ప, తెలుగు వెంకటమ్మ, తెలుగు నర్సి ములు, వడ్డె బసప్పలకు పరిహారం పూర్తిగా అందించలేదని వాపో యారు. తమకు పూర్తి పరిహారం అందించి న్యాయం చేయాలని తమ గోడును వినిపించి వినతిపత్రం ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

ఆడపడుచులకు అండగా 'కల్యాణలక్ష్మి'


ప్రవీణ్‌కుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న రైతులు

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా అందిస్తున్న ఆర్థికసాయం పేదింటి ఆడపడుచులకు అండగా ఉంటుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 36 మంది లబ్ధి దారులకు చెక్కులు పంపిణీ చేశారు. మరో 5గురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్ రెడ్డి, నాయకులు నర్సిములుగౌడ్, రాంచంద్రారెడ్డి, వెంకట్రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, నర్సిములునాయుడు, మల్లికార్జున్, భీంరావు, ఎంపీడీవో వెంక న్‌గౌడ్, తహసీల్దార్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ తిరుపతిరెడ్డి కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు కల్యా ణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్రావ్, విజయ్‌కు మార్, వెంకట్‌రెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

'నేషనల్ మీన్స్ కమ్ మెరిట్'లో విద్యార్థుల ప్రతిభ

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): తాండూర్‌లో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎగ్జామ్‌కు బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 45మంది విద్యార్థులు హాజర య్యారు. అందులో ఐదుగురు విద్యార్థులు ప్రతిభ కనబర్చి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్‌కు అర్హత సాధించారని జీహెచ్ఎం హరిలాల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు బాకారం చంద్రశేఖర్, బాకారం మల్లయ్య, హరికాంత్, ప్రశాంత్, అనిల్‌కు మార్, శివరాజ్, నామ్య, వెంకటయ్య, కృష్ణ, భవానీ, సుశీల, లక్ష్మీకాంత్ రావు, కాశయ్య, మాధవరెడ్డి, హైమద్, రమేశ్, మధుకర్, బాల్‌రాజ్, శ్రీకాం త్‌లు శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించి అభినందించారు.

కటకటాల్లోకి.. ఖాకీచకుడు

యువతిని మోసగించిన కేసులో కానిస్టేబుల్‌కు రిమాండ్

బాధితులకు అండగా నిలవాల్సిన ఓ పోలీసు తన వంకర బుద్ధిని చూపాడు. యువతి సమస్యను ఆసరాగా తీసుకొని మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేశాడు. తీరా పెళ్లి చేసుకోమంటే వేధించ సాగాడు. ఎట్టకేలకు అతడి అకృత్యాల నుంచి బయటపడి సైబర్ పోలీస్ కమిషనర్‌ను ఆశ్రయించింది. ఆఖరికి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ ఉదంతం మేడ్చల్ పీఎస్ పరిధిలో ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాలిలా ఉన్నాయి..

- ఫిర్యాదు చేసేందుకు వచ్చిన యువతిపై కన్ను
- పెళ్లి కాలేదని లొంగదీసుకుని గర్భవతిని చేసిన వైనం
- మేడ్చల్ పీఎస్ పరిధిలో వెలుగులోకి..
- ఈ వ్యవహారం తెలిసి బదిలీ వేటు
- ఆమె కంప్లయింట్‌తో నిందితుడి భార్య, మరో కానిస్టేబుల్‌పై కేసు


సుధాకర్‌రెడ్డి

మేడ్చల్ టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేడ్చల్.. ఇందిరానగర్ కాలనీకి చెందిన ఓ దళిత యువతి తన తల్లితో కలిసి కొందరు డబ్బుల వ్యవహార ంలో వేధిస్తున్నారంటూ గతేడాది మార్చి 31న స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. అక్కడ కానిస్టేబు ల్‌గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ రెడ్డి యువతిపై కన్నేసాడు. సమస్యను పరిష్కరిస్తానంటూ తల్లీకూతుళ్లను నమ్మించాడు. ఫోన్ నంబర్ ఇవ్వగా మరుసటి రోజు కాల్ చేస్తే డబ్బుల వ్యవహారం సివిల్ తగాదా కావటంతో న్యాయవాదితో మాట్లాడాలన్నాడు. తెలిసిన ఓ న్యాయవాదిని తన ఇంటికి పిలుపిస్తానంటూ నమ్మించి పోలీస్‌స్టేషన్ వద్దకు పిలిపించి, తనను ఇంటికి తీసుకెళ్లాడు. ఇదే సందర్భంగా వివాహం కాలేదని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. 15 రోజుల అనంతరం తన తల్లిదండ్రులతో మాట్లాడిస్తానని ఇంటికి పిలిచి తన కోరిక తీర్చుకున్నాడు. ఈ క్రమంలోనే గతేడాది జూలైలో యువతి గర్భం దాల్చింది. విషయం తెలుసుకొని అబార్షన్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తే ఒప్పుకోలేదు. దీంతో బలవంతంగా అబార్షన్ మాత్రలు వేశాడు.

పెళ్లయిన విషయం తెలిసింది ఇలా..

గతేడాది ఆగస్టులో యువతి కానిస్టేబుల్‌కు ఫోన్ చేయగా భార్య లిఫ్ట్ చేసి సుధాకర్ భార్యనని చెప్పటంతో విషయం బయట పడింది. ఈ విషయమై అతడిని నిలదీసింది. ఇద్దరి మధ్య మనస్పర్థలొచ్చాయి. సుధాకర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలో తన భార్యకు యువతిని పరిచయం చేసేందుకు ఇంటికి తీసుకెళ్లాడు. అనంతరం భార్యాభర్తలు ఇద్దరు కూడా బెదిరించి పంపారు. ఈ వ్యవహారంపై తెగతెంపులు చేసుకోవటానికి తరచూ యువతి ఇంటికి వెళ్లి బెదిరిస్తుండేవాడు. మేడ్చల్ పీఎస్‌లో పనిచేసే మరో కానిస్టేబుల్ సాయంతో ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేశాడు. అయితే గతేడాది డిసెంబరు 16న బైక్‌పై యువతిని ఎక్కించుకొని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని రాయిలపూర్ గ్రామం వైపు తీసుకు వెళ్లాడు. బైక్‌పై నుంచి కిందికి నెట్టేశాడు. తీవ్ర గాయాలతోనే మేడ్చల్ సీఐ సత్యనారాయణకు ఫిర్యాదు చేసింది. ఆయన ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోగా అతడిపై బదిలీ వేటు వేసి సైబరాబాద్ కమిషనరేట్‌కు పంపించారు. విషయం తెలుసుకున్న యువతి తనకు న్యాయం చేయాలని ఈనెల 3న కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా ఈ నెల 4న కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులు బయటికి పొక్కకుండా జాగ్రత్తపడ్డారు. బదిలీపై వెళ్తున్న సుధాకర్‌రెడ్డిని సత్కరించి సాగనంపడంపై పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

రిమాండ్‌కు తరలించాం

: ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి



కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు శుక్రవారం మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కాగా, బాధితురాలి ఫిర్యాదు ప్రకారం సుధాకర్‌రెడ్డి, అతడి భార్య సింధూజ, పీఎస్‌కు చెందిన కానిస్టేబుల్ కళ్యాణ్ గౌడ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అయితే, వివరాలను రెండు రోజుల పాటు గోప్యంగా ఉంచటం పట్ల పోలీసుల తీరుపై విమర్శలు వస్తున్నాయి.

ఉరేసుకొని బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు


జ్యోతి(ఫైల్)

వికారాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : బీటెక్ విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... కుల్కచర్ల మండలం ముజాయిద్ పూర్‌కు చెందిన సత్యనారాయణ 15 ఏళ్లుగా వికారాబాద్‌లో పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. గాంధీ కాలనీలో అద్దెకు ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. సత్యనారాయణ, నాగమణి దంపతులుకు కూతురు, కుమారుడు ఉన్నారు. ఈ నెల 5న స్వగ్రామంలో బంధువుల ఇంట్లో వివాహం ఉండగా కుటుంబం మొత్తం ఇక్కడికి వెళ్లింది. కూతురు జ్యోతి(21) తనకు బీటెక్ ఫైనలియర్‌కు చెందిన ఆన్‌లైన్ పరీక్ష ఉందని ఈనెల 6న వికారాబాద్‌కు వచ్చింది. కాగా పెళ్లికి కావాల్సిన దుస్తులు తీసుకెళ్దామని శుక్రవారం తండ్రి తిరిగి ఇంటికి రాగా లోపలి నుంచి గడియ పెట్టి ఉంది. ఎంత పిలిచినా కుమార్తె స్పందించడం లేదు. ఫోన్ చేస్తే ఎత్తక పోవడంతో స్థానికుల సహాయంతో తలుపులు పగులగొట్టి చూస్తే తాడుతో ఉరి వేసుకుని విగతజీవిగా కనిపించింది. ఆ మేరకు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్నారు. సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బీమ్ కుమార్ తెలిపారు.

తాగునీటి కోసం ఆందోళన

- హరిజనవాడ పాఠశాలలో విద్యార్థుల అవస్థలు
- ఉపాధ్యాయులను నిలదీసిన తల్లిదండ్రులు


ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

బషీరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎక్మాయి హరిజనవాడ పాఠశాలలో నీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం స్థానిక పాఠశాలకు వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. అక్కడి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని నీటి వసతి సౌకర్యాలపై పిల్లల తల్లిదండ్రులు ఆరా తీశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద రూ.6 లక్షల 20 వేలు మంజూరైతే పనులను అసంపూర్తిగా చేపట్టడమేమిటంటూ నిలదీశారు. ఆ పనులు ఎందుకు పూర్తికావడం లేదని, కాంట్రాక్టర్ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తాగునీటి కుళాయిలు, మరుగుదొడ్లకు నీటి సరఫరాకు కనెక్షన్ లేక నెలల తరబడి నిరుపయోగంగా మారాయని మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులకు రూ.1.30 కోట్లు


మాట్లాడుతున్న శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి

ఆమనగల్లు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఎస్సీ ప్రత్యేక నిధుల కింద కడ్తాల మండలానికి రూ.1.30 కోట్లు మంజూరైనట్లు డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయినట్లు పేర్కొన్నారు. శుక్రవారం కడ్తాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాలలో అంతర్గత మురుగు కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు చెప్పారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో కడ్తాల మండలంలో 28 పనులకు నిధులు మంజూరైనట్లు వారు వెల్లడించారు. ఈ నిధులతో వీలైనంత త్వరగా అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణ పనులు చేపడతారన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు యాదగిరి రెడ్డి, జహంగీర్‌అలీ, నాయకులు బాల్‌రాజ్, సత్యంయాదవ్, రాజేంద్, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'ఇద్దరూ' సమానమే..

మహిళా సాధికారత బృందం సభ్యురాలు వరలక్ష్మి


బేటీ బచావో, బేటీ పఢావో ఫ్లెక్సీతో మహిళలు

పరిగి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): సమాజంలో తల్లిదండ్రులు లింగ వివక్ష చూపకుండా అమ్మాయి, అబ్బాయి ఇద్దరినీ సమానంగా చూడాలని మహిళా సాధికారత బృందం సభ్యురాలు, జెండర్ స్పెషలిస్ట్ వరలక్ష్మి అన్నారు. మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం పరిగిలోని అంబేడ్కర్ భవన్‌లో బేటీ బచావో, బేటీ పఢావో అంశంపై మహిళకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అమ్మాయి, అబ్బాయిలను వ్యత్యాసంగా చూస్తే ఆ ప్రభావం వారి జీవితంపై పడుతుందన్నారు. ప్రతీఇంట్లోని తల్లిదండ్రులు.. కుమారుడు తన సోదరి పట్ల ఎలా నడుచుకుంటాడో, బయట సమాజంలోని అమ్మాయిల పట్ల కూడా అదే బాధ్యతతో ఉండాలని సూచించారు. ఈ విషయాలను తల్లిదండ్రులే వారి పిల్లలకు చెప్పాలని సూచించారు. బాల్యవివాహాలు చేయడం మంచికాదని, ఇలా చేయడం వల్ల భవిష్యత్‌లో శారీరకంగా మానసికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. జెండర్ స్పెషలిస్ట్ బాబు మాట్లాడుతూ, మహిళలు పని ప్రదేశాల్లో ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనా ఐసీసీ కమిటీకి ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత సభ్యులు పాల్గొన్నారు.

పింఛన్ డబ్బుల కోసం నానమ్మపై దాడి

- గాయపడిన వృద్ధురాలు
- మనవడిపై కేసు
- వికారాబాద్ జిల్లా తాండూరులో ఘటన


గాయపడిన మాణెమ్మ, మనవడు నరేష్

తాండూరు రూరల్, ఫిబ్రవరి 7, (ఆంధ్రజ్యోతి) : పింఛన్ డబ్బుల కోసం నానమ్మపై మనవడు దాడి చేసిన సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చెంగోల్‌లో చోటుచేసుకుంది. కరన్‌కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బైరంపల్లి మాణెమ్మకు సుధాకర్, వెంకటప్ప అనే ఇద్దరు కుమారులున్నారు. సుధాకర్ కొడుకు నరేష్ కూలీ పనులు చేస్తుంటాడు. ఈ క్రమంలో నానమ్మకు వచ్చే పింఛన్ నగదు కోసం అతను ఇబ్బంది పెట్టేవాడు. శుక్రవారం కూడా పింఛన్ సొమ్ములు ఇవ్వాలని అడుగగా తిరస్కరించింది. దీంతో ఆగ్రహానికి గురైన మనవడు ఇనుపరాడ్డుతో వృద్ధురాలిపై దాడి చేశాడు. దీంతో తలకు గాయాలు కాగా తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మాణెమ్మ కుమారుడు వెంకటప్ప ఫిర్యాదు మేరకు నరేష్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.

డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన లాల్‌కృష్ణ


భట్టిని సన్మానిస్తున్న లాల్‌కృష్ణ

పరిగి,ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను శుక్రవారం ఢిల్లీలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎం.లాల్‌కృష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను శాలువా, పూలమాలతో సత్కరించారు. బీసీలకు స్థానిక సంస్థలతో పాటు చట్ట సభల్లో కూడా బీసీ రిజర్వేషన్‌ల అమలుకు మద్దతు తెలపాలని కోరారు. గత ప్రభుత్వంలో బీసీల ప్రాధాన్యత తగ్గిందని, ఈ ప్రభుత్వంలోనైనా ప్రాధాన్యతను పెంచాలని కోరినట్లు తెలిపారు.

బిల్లులకు చట్టబద్ధత చరిత్రాత్మకం

- ఎమ్మెల్యే శంకర్
- కొత్తూర్‌లో దరువేసిన వీర్లపల్లి


కొత్తూర్‌లో సభలో దరువేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ నాయకులు

కొత్తూర్, ఫిబ్రవరి 7: (ఆంధ్రజ్యోతి) ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు అసెంబ్లీలో బిల్లు, బీసీ కులగణనపై కేబినెట్ ఆమోదించడం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన దళితులు, బీసీల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత డప్పుల మోతకు ఎమ్మెల్యే హాజరై దరువేశారు. స్థానిక చౌరస్తాలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి డప్పుల ర్యాలీ ప్రారంభించారు. అక్కడి నుంచి ర్యాలీ స్థానిక అంబేడ్కర్ కాలనీ వరకు కొనసాగింది. ఇక్కడున్న రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వర్గీకరణ బిల్లుతో పాటు, బీసీలకు కులగణన పై క్యాబినేట్ ఆమోదించారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ, మండల శాఖ అధ్యక్షుడు జె. సుదర్శన్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, కొత్తూర్ మాజీ సర్పంచ్ జెనిగె జగన్, ఎస్సీ సెల్ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కర్రొళ్ల సురేందర్, నాయకులు అంబటి ప్రభాకర్, దేవేందర్‌ముదిరాజ్, కమ్మరి జనార్దన్‌చారి, ఎంప సత్తయ్య, ఇందూరి శ్రీను, నవీన్‌చారి, చిలకమర్రి నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన కులగణన, ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో జరిగిన సంబురాల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ఆయన్ను మహిళలు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు పనులకు శంకుస్థాపన చేశారు. నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, కృష్ణారెడ్డి ఉన్నారు.

ఆడబిడ్డలపై ఆగని అఘాయిత్యాలు

(5వ పేజీ తరువాయి)

వ్యక్తి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. మంచాలలోని ఓ రిసార్ట్‌లో విహారయాత్రకు విచ్చేసిన ఆరేళ్ల చిన్నారిపై స్కూల్ డ్రైవర్‌గా పనిచేస్తున్న జోసఫ్‌రెడ్డి అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శంషాబాద్‌లోని ఆన్‌ఫ్రంట్ జీసస్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఈ నెల 4న మంచాల మండల పరిధి కాగజ్ ఘట్ సమీపంలోని రిసార్టుకు విహార యాత్రకు వచ్చి సాయంత్రానికి తిరిగి వెళ్లారు. విహారయాత్రకు వచ్చి ఇంటికి తిరిగి వెళ్లిన ఆ చిన్నారికి రక్తస్రావం కావడంతో తల్లిదండ్రులు ఆరా తీశారు. స్కూల్ వ్యాన్ డ్రైవర్ వాష్‌రూమ్‌కు తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు ఆ చిన్నారి తెలిపింది. దీంతో బాలిక తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని గోప్యంగా విచారణ జరుపుతున్నారు. నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో ఓ మైనర్ బాలికపై ఐదుగురు యువకులు కిడ్నాప్ చేసి సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 9వ తరగతి చదువుతున్న విద్యార్థినితో స్నేహంగా ఉంటున్నట్లు నటించి ఈనెల 5వ తేదీన నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి యువకులు సామూహిక అత్యాచారం చేశారు. ఈవిషయం ఎక్కడైనా చెబితే చంపేస్తామని బాలికను బెదిరించారు. ఈవిషయం బాలిక తన కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన నార్సింగ్ పోలీసులు మధుసూదన్, జయంత్, తరుణ్ కుమార్, సాయికుమార్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిపై కిడ్నాప్ కేసుతో పాటు పోక్సో కేసు కూడా నమోదు చేశారు. వీరికి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. మేడ్చల్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన యువతిని లొంగదీసుకుని గర్భవతిని చేశాడు. అంతటితో ఆగకుండా ఆమెను బెదిరిస్తూ దాడికి పాల్పడ్డాడు. చివరకు ధైర్యం చేసి ఆ యువతి తనకు ప్రాణహాని ఉందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లింది. చివరకు పోలీసులు సదరు కానిస్టేబుల్‌పై కేసు నమోదు చేసి గుట్టుచప్పుడు కాకుండా రిమాండ్‌కు పంపారు.

పరారీలో ఉన్న పోక్సో నిందితుడి అరెస్ట్

ఇదిలా ఉంటే ధారూర్‌లో పరారీలో ఉన్న పోక్సో కేసు నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. స్టేషన్ ధారూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పెద్ద గొల్ల కిష్టయ్య మద్యం మత్తులో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో గత డిసెంబరు 13వ తేదీన అతనిపై పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. అప్పటి నుంచి పరారీలో ఇతన్ని పోలీసులు వికారాబాద్‌లో అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. అలాగే ఇబ్రహీంపట్నంలోని లయోలా మోడల్ స్కూల్‌లో ఓ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పాఠశాల ప్రిన్సిపాల్ దీనావన్‌రావుపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ శుక్రవారం ఆ పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాలు ఆందోళన నిర్వహించాయి.

యూజీ, పీజీ స్టూడెంట్ ఫెస్ట్ విజయవంతం



రెండురోజుల పాటు జరిగిన ఆలిండియా యూజీ, పీజీ స్టూడెంట్స్ ఫెస్ట్ ముకాబిలా-2025 శుక్రవారంతో ముగిసింది. ధ్రువ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మేంట్ ఈ కార్యక్రమం నిర్వహించింది. ఇందులో నృత్యాలు, పాటలు, క్విజ్, ఫొటోగ్రఫీ, వ్యాసరచన తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. అందులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని విజేతలుగా ప్రకటించారు. ఆ మేరకు బహుమతిగా రూ. లక్ష నగదు అందజేశారు. ఆపై ధ్రువ పీజీడీఎం కార్యక్రమం కింద రూ. కోటి స్కాలర్‌షిప్ ఇచ్చారు. కార్యక్రమంలో నటుడు రవి వర్మ, దర్శకుడు విశ్వకరుణ్, కళాశాల వైస్‌చైర్మన్ ఎస్.పుష్పలత పాల్గొన్నారు. (మేడ్చల్ టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి)

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

- ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం హర్షణీయం
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు , ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అన్ని సామాజిక వర్గాలకు మేలు చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమన్నారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, కల్వకుర్తి మండలాల్లో శుక్రవారం పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.3.50 లక్షలు చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైన గానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిన్నింటినీ అధిగమించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీనవర్గాలకు 42 శాతం సీట్లు ఇస్తామంటూ సీఎం ప్రకటన చేయడం హర్షదాయకమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీత నర్సింహా, వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, భూపతిరెడ్డి, ఆనంద్, అశోక్‌రెడ్డి, విజయ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఇది కార్పొరేట్, సంపన్నుల బడ్జెట్

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్


కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

వికారాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర బడ్జెట్ తీరు చూస్తే ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తుందో అర్థం అవుతుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్. మహిపాల్ పేర్కొన్నారు. కార్పొరేట్ సంపన్న వర్గాలకు దేశ సంపద దోచి పెట్టేలా దాన్ని రూపొందించారని దుయ్యబట్టారు. శుక్రవారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ మతోన్మాద ఆర్థిక దివాలాకోరు తనానికి ఈ బడ్జెట్ నిదర్శనమన్నారు. సంపద సృష్టించే కార్మికులు, కర్షకులు, పేదలు, ప్రజలపైన భారాల మోపే పద్ధతిలో బడ్జెట్ ఉండడం సిగ్గు చేటన్నారు. కార్మికులు కనీస వేతనాలు పెంచే ఆలోచన ఇందులో లేదన్నారు. పేదరికం నిరుద్యోగం సామాన్యులపై ధరల భారం పెరిగేలా ఉందని అందరూ వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్, సీఐటీయూ రైతు సంఘం నాయకులు లక్ష్మి, అలవేలు, రవీంద్ర, రాజు, రమేష్ కుమార్, లక్ష్మి, కార్మికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భూములు ఇవ్వలేం

- తండాకు వెళ్లిన అధికారుల వద్ద రైతుల నివేదన
- సర్వే చేయొద్దని వేడుకోలు

దుద్యాల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): దుద్యాల మండలంలో రోటిబండ తండాలో శుక్రవారం భూ సర్వే నిర్వహించేందుకు వెళ్లిన అధికారులకు కొంత మంది రైతుల నుంచి వ్యతిరేకత ఎదురైంది. మహిళా రైతులు ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. తమ భూముల్లో సర్వే చేయొద్దని తేల్చి చెప్పారు. నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ఇండస్ట్రియల్ కారిడార్‌కు భూములు ఇచ్చి ఎలా బతకాలని, తాము ఈ భూములపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నామని వాపోయారు. తమ భూముల జోలికి రావొద్దని, సర్వే చేయొద్దని వేడుకున్నారు.

ఆత్మహత్యకైనా సిద్ధం



నాకు నలుగురు కుమారులు ఉన్నారు. ప్రభుత్వం ఇచ్చిన రెండు ఎకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాం. ఇలాంటి భూములను ఇండస్ట్రియల్ కారిడార్‌కు ఇచ్చేది లేదన్నారు. మా భూముల జోలికి వస్తూ ఆత్మహత్య చేసుకునేందుకు వెనుకాడేదీ లేదు.

సోనిబాయి, రోటిబండతండా

సాయం చేస్తారనుకుంటే..



నాకు రెండు ఎకరాల భూమి ఉంది. ఎట్టి పరిస్థితుల్లో భూములు ఇచ్చేది లేదు. ఎస్టీలను ప్రభుత్వం అన్యాయం చేస్తుంది. సహాయం చేస్తారు అనుకుంటే మా భూములను తీసుకొని కంపెనీలకు అమ్ముకుంటున్నారు. మా భూముల్లో సర్వే చేయరాదు.

పాండునాయక్, రోటిబండ తండా

బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడికి సన్మానం

శామీర్‌పేట, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) : బీజేపీ నూతన జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్‌ను ఎమ్మెల్సీ రామచంద్రారావు, పార్టీ నేతలు సన్మానించారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రోగ్రాం ఉండటంతో రామచంద్రారావు హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు వెళ్తున్నారు. మార్గమధ్యంలో శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ పరిధిలోని దొంగల మైసమ్మ చౌరస్తా వద్ద ఆగారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, పార్టీ ఇతర నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. నూతన అధ్యక్షుడిగా నియామకమైన బుద్ధి శ్రీనివాస్‌ను ఎమ్మెల్సీ అభినందించి, సన్మానించారు. కృష్ణాముదిరాజ్, మామిండ్ల శ్రీనివాస్, విక్రమ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి



ఇంటి పన్ను వసూలు చేస్తున్న పంచాయతీ కార్యదర్శి

మోమిన్‌పేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి నర్సింహులు కోరారు. మండలంలోని ఎన్కతల గ్రామంలోని పలు వార్డుల్లో శుక్రవారం ఇంటి పన్నులు వసూలు చేశారు. ఈనెల చివరిలోపు ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా ఇంటి పన్ను చెల్లించాలన్నారు. ఈనెల 31వరకు పన్నులు వసూలుచేసే దిశగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ నాగరాజు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం చరిత్రాత్మకం



గుండాల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దోమ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని గుండాల్ గ్రామంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి, యాదవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్: మండలంలోని కొత్తూర్ గ్రామంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమ్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న హెచ్‌ఎం చంద్రయ్య

కులకచర్ల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కామునిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారులతో బియ్యంలో అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం చంద్రయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్ పండరిబాయి, కార్యదర్శి శైలజ, ఉపాధ్యాయులు లలిత, రజిత, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి అంబేడ్కర్ జయంతి



రమాబాయి అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

కొడంగల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో రమాబాయి అంబేడ్కర్ 127వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు మాట్లాడుతూ.. భావితరాల కోసం రమాబాయి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, మల్లమ్మ, భారతి, కృష్ణవేణి, సరస్వతి, శోభ, శిరీష, అంజమ్మ, వెంకటమ్మ, పద్మ, అంజమ్మ పాల్గొన్నారు.

కాలినడకన తిరుమలకు వెళ్లిన భక్తుడికి సత్కారం



భక్తుడిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): 17రోజుల పాటు నడిచి తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని వచ్చిన ఎండవెల్లి రమేష్‌గుప్తను పలువురు నాయకులు ఘనంగా సత్కరించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌ఎఫ్‌సీనగర్‌కు చెందిన ఎండవెల్లి రమేష్‌గుప్త గతనెల 18న తిరుపతికి కాలినడకన ప్రయాణం ప్రారంభించి నిరంతరాయంగా 17రోజుల పాటు నడక సాగించి స్వామివారిని దర్శించుకున్నాడు. నిత్యం 35 నుంచి 40కిలోమీటర్ల వరకు నడిచినట్లు తెలిపారు. తిరుమలకొండకు చేరుకున్న అనంతరం కాళ్ల నొప్పులతో నడవలేని స్థితికి చేరానని అయిన స్వామివారిని దర్శించుకొని తిరుగు ప్రయాణం కారులో సాగించినట్లు ఆయన తెలిపారు. కాలినడకన శ్రీ ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని వచ్చిన రమేష్ గుప్తను గురువారం రాత్రి కాంగ్రెస్ నాయకులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, సుదాకర్‌రెడ్డి, నర్సింహరెడ్డి, స్థానికులు సాంబశివారెడ్డి, చెన్నారెడ్డి తదితరులు శాలువాలతో సత్కరించి అతడి సాహసాన్ని అభినందించారు.

నేటి నుంచి బొంకూరు, బిజ్జారం మల్లికార్జునస్వామి జాతర

తాండూరు రూరల్, ఫిబ్రవరి 7, (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బొంకూరు, బిజ్జారం మల్లికార్జున స్వామి జాతర, నేటి(శనివారం) నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త, ఎముకల ఆయుర్వేద నాటు వైద్యుడు కుర్వ కిష్టయ్య పేర్కొన్నారు. 8వ తేదీన ధ్వజస్తంభ పూజా, వెండి పల్లకిసేవా, 9వ తేదీన గంగాస్నానం, స్వస్తి పుణ్యాహవచనం, నవగ్రహ పూజ, మహారుద్రాభిషేకం, 10వ తేదీన ఉదయం 8 గంటలకు బోనాలు, ఉదయం 10.15గంటలకు భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం జరుగుతుందని ఆయన తెలిపారు. జాతర ఉత్సవాల సందర్భంగా కోలాటం, భజన కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకోవాలని కిష్టయ్య కోరారు.

వాగు దాటలేక.. గమ్యం చేరలేక

- బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్న మాల్‌చెట్టిపల్లి తండా వాసులు
- ఎన్నికల హామీలు విస్మరిస్తున్న పాలకులు
- పట్టించుకోని అధికారులు



మల్‌చెట్టిపల్లి తండాకు వెళ్లే వాగు (ఫైల్)



మాడ్గుల్ తండాకు వెళ్లే రోడ్డు దుస్థితి

కోట్‌పల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కంకణాలపల్లి నుంచి మల్‌చెట్టిపల్లి తండాకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో ఉన్న వాగుపై ఏళ్లుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అదేవిధంగా తాండాకు వెళ్లేందుకు కనీసం రోడ్డు వేయకపోవడంతో తండావాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. దీంతో అత్యవసర సమయాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రభుత్వం నూతనంగా బ్రిడ్జి మంజూరు చేయాలని తండావాసులు కోరుతున్నారు.

టెండర్ ప్రక్రియ పూర్తయింది

బార్వాద్ నుంచి మాడ్గుల్‌తండా వరకు రోడ్డు నిర్మాణానికి 1.50కోట్ల నిధులు కోసం 2022 సంవత్సరంలో టెండర్ ప్రక్రియ పూర్తయింది. దాదాపు 15రోజుల్లో అగ్రిమెంట్ అవుతుంది. బార్వాద్ తాండా రోడ్డు కోసం 1.82కోట్ల నిధులు మంజూరయ్యాయి. అగ్రిమెంటు దశలో ఉంది. త్వరలో పనులు ప్రారంభమవుతాయి.

- సత్యానందం, ట్రైబల్ వెల్ఫేర్, డీఈఈ

నివేదికలు పంపించాం

కంకణాలపల్లి గ్రామం నుంచి మల్‌చెట్టిపల్లి తండా వరకు కిలోమీటర్ మేర రోడ్డు, బ్రిడ్జి నిర్మాణాలకు దాదాపు రూ.12కోట్ల వ్యయం అంచనా వేసి నివేదికలు ప్రభుత్వానికి పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

- జేఎం, జితేందర్, పీఆర్, డీఈఈ మర్పల్లి

గిరిజన తండాలకు లేని రోడ్లు

మండలంలోని బార్వాద్ గ్రామ పంచాయతీ నుంచి నూతనంగా గ్రామపంచాయతీ ఏర్పాటు అయిన బార్వాద్ తండాకు దాదాపు 800మీటర్ల మేర, మద్గుల్ తాండాకు 3కిలోమీటర్ల మేర రెండు తండాలకు రోడ్డుపై కంకర వేసి వదిలేశారు. సంవత్సరాలు గడిచిపోతున్నా రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో తండావాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. అధికారులు బ్రిడ్జి, రోడ్డు నిర్మాణాలకు సంబంధించి నివేదికలు పంపామని చెబుతున్నారు. ఎన్నికల సమయంలో ప్రజా ప్రతినిధులు హామీలు ఇవ్వడమే తప్ప పనులు నేరవేరడం లేదని ప్రజలు వాపోతున్నారు.



కంకణాలపల్లి నుంచి మాల్‌చెట్టిపల్లి తండాకు వెళ్లే రోడ్డు

రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం



మా తండాకు బీటీ రోడ్డు లేక ఇబ్బందికరంగా ఉంది. 20 సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి. ప్రభుత్వాలు మారుతున్నా, మాకు ఇప్పటివరకు కంకర రోడ్డే ఉంది. నూతనంగా బీటీరోడ్డు నిర్మిస్తే ఇబ్బందులు తొలగుతాయి.

- వసంత్ రావు, బార్వాద్ తండావాసి

మెనూ ప్రకారం భోజనం అందించాలి



దోమ: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో వెంకట్

దోమ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో వెంకట్ సూచించారు. మండలంలోని దాదాపూర్, మల్లెపల్లి తండా పాఠశాలలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో వంద శాతం ఆపార్ ఐడీని పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా జీపీ, ఈపీ, ఎఫ్‌పీ, ఎఫ్‌ఏ-1, ఎఫ్ ఏ-2, ఎఫ్‌ఏ-3, ఎఫ్‌ఎల్‌ఎన్ బేస్‌లైన్, మీడ్ లైన్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ ఉపయోగించొద్దన్నారు. సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. ఎపీపీసీ, మన ఊరు, మనబడి నివేదికను అందించాలన్నారు. అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. దాదాపూర్ ఉన్నత పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. అనంతరం సన్‌షైన్ ప్రైవేట్ పాఠశాలను సందర్శించి ఆపార్ ఐడీని వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్: మధ్యాహ్న భోజనం నాణ్యతతో వండి పెట్టాలని బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేష్ భోజన ఏజెన్సీ మహిళలకు సూచించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల(బాలికలు)లో శుక్రవారం మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, జీహెచ్‌ఎం హీర్యానాయక్‌తో కలిసి భోజనాన్ని పరిశీలించి అన్నం ముద్దగా లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు భోజనం స్వయంగా వడ్డించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి



సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు, పరిశ్రమల ప్రతినిధులు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని టెక్ మహీంద్రా మాజీ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ రావు తెలిపారు. పోచారం మున్సిపాలిటీ, వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో శుక్రవారం స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన 'ఎసెన్షియల్స్ ఆఫ్ కెరియర్ షెపింగ్' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మేనేజ్‌మెంట్ విద్యార్థులు కమ్యునికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీడీఎల్ మాజీ జీఎం సంపత్‌కుమార్, డీన్లు విష్ణుచందన, శ్రీనివాస్‌రావు, అధ్యాపకులు, కో-ఆర్డినేటర్లు లక్ష్మి, పావని, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో హైదరాబాద్‌లో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తాండూరు మండలం కొటబాస్పల్లి వాస్తవులు తిమ్మన్నకు సీఎం సహాయనిధి ద్వారా రూ.2లక్షల 50వేలు, పెద్దేముల్ మండలం కందనెల్లి వాస్తవ్యులు పి.రాజరత్నంకు రూ. 50వేలు మంజూరయ్యాయి. ఈ చెక్కులను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉత్తం చంద్ ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



గౌతాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెన్నె నాగప్ప తదితరులు

తాండూరు రూరల్: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నె నాగప్ప అన్నారు. మండలలోని గౌతాపూర్ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ.15లక్షలతో సీసీరోడ్డు పనులు శుక్రవారం ప్రారంభించారు. గౌతాపూర్‌లలో లక్ష్మప్ప ఇంటి నుంచి హనుమాన్ ఆలయం వరకు, జెన్నె రాములు ఇంటి నుంచి ఈడ్గి నర్సింహులు, వెంకటేశం ఇంటి నుంచి కుర్వరాజు ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్, నాయకులు రాంచంద్రారెడ్డి, మల్లారెడ్డి, జెన్నె నాగప్ప, రాములు, దస్తప్ప, జయప్ప, జెన్నె శ్రీను పాల్గొన్నారు.

చౌడాపూర్: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్పాటి అశోక్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, యాదయ్య, ఎరుకలి యాదయ్య, సలీం, లింగం, రషీద్ పాల్గొన్నారు.

వేదిక నిర్మాణానికి ఉపాధ్యాయుడి విరాళం



పనులు ప్రారంభిస్తున్న ద్యావరి నరేందర్‌రెడ్డి

తాండూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వేదిక నిర్మాణానికి అదే పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ద్యావరి నరేందర్‌రెడ్డి రూ.1.80లక్షల విరాళాన్ని అందజేశారు. తన తల్లిదండ్రులు ద్యావరి నారాయణమ్మ, ద్యావరి చిన్న రాంరెడ్డి జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. ద్యావరి నరేందర్‌రెడ్డిని పాఠశాల హెచ్‌ఎం సునిత, ఉపాధ్యాయులు తోటి ఉపాధ్యాయుడైన ద్యావరి నరేందర్‌రెడ్డిని అభినందించారు.

మత్స్య సహకార సంఘ భవనం ప్రారంభం

దోమ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండాల్ గ్రామంలో మత్స్యశాఖ, డీఎంఎఫ్‌టీ నిధులు రూ.1.25లక్షలతో నిర్మించిన మత్స్యసహకార సంఘం భవనాన్ని శుక్రవారం మండల పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి, మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ అంజిలయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి రమేశ్‌గౌడ్, నాయకులు అంతిరెడ్డి, యాదయ్యసాగర్, శేఖర్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

నేటి నుంచి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

ఘట్‌కేసర్ రూరల్: ఎదులాబాద్‌లోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నేటి(శనివారం) నుంచి ఈనెల 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు అంబారిపేట వంశస్తులు తెలిపారు. నేడు ఉదయం తొళ్లక్కం, దివ్యప్రబంధ పారాయణం, ద్రావిడ వేద పారాయణం, 9న స్వామివారికి సేవాకాలం, ప్రాభోదకి ఆరగింపు, మంటప ప్రాకార సేవ, తీర్థప్రసాద గోష్టి, దివ్యప్రబంధ పారాయణం, 10న సేవాకాలము, వైకుంఠోత్సవము(పరమపదోత్సవ ము) 11న స్వామివారి పల్లకీసేవ, స్వామివారి తిరుక్కల్యాణము(లగ్నము), 12న స్వామివారి విమానరథోత్సవం, 13న చక్రతీర్థంతో ఆలయబ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

నేడు కవియిత్రి మొల్ల విగ్రహావిష్కరణ

తాండూరు రూరల్: మండలంలోని అంతారం చౌరస్తా సమీపంలో నేడు(శనివారం) కవయిత్రి మొల్ల విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు కుమ్మర సంఘం అధ్యక్షుడు కుమ్మర పాండు, ప్రధాన కార్యదర్శి కుమ్మర అనంతయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేటి నుంచి ఓంకారేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

కులకచర్ల: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఓంకారేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శనివారం నుంచి సోమవారం వరకు జరగనున్నట్లు వీరశైవ సమాజం సభ్యులు తెలిపారు. ఆలయంలో పార్వతీ సమేత ఓంకారేశ్వరస్వామి, నంది, శిఖర, ధ్వజస్తంభం, విఘ్నేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, నాగదేవతల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. శివస్వాములకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నేడు హకీంపేట్‌లో భూ సర్వే

దుద్యాల: దుద్యాల మండలంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం శనివారం హకీంపేట్‌లో రైతుల పట్టా భూముల్లో సర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కిషన్‌నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 246 సర్వే నెంబర్ మినహా 237 నుంచి 251 వరకు సర్వే నెంబర్‌లలో గల 146 ఎకరాల 34 గుంటల భూ సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు.

'ప్రభుత్వ భూమి ఆక్రమించలేదు'

ఘట్‌కేసర్: ప్రభుత్వ భూమి ఆక్రమించి ప్లాట్లు చేసి విక్రయిస్తున్నట్లు తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని కోలా మహేష్ అనే వ్యక్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారపల్లిలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్లాట్లుచేసి అమ్ముతున్నట్లు తనపై కలెక్టర్‌కు, ఆర్డీవోకు ఫిర్యాదు చేయడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.

క్రైం కార్నర్

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఏటీఎంలో డబ్బులు డ్రా చేసుకొని వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. సీఐ రాజువర్మ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోచారం మున్సిపాలిటీ, వెంకటాపూర్‌కు చెందిన మేడబోయిన నవీన్ (38) సెంట్రింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా శుక్రవారం రాత్రి నవీన్ తన బైక్‌పై వెంకటాద్రిటౌన్‌షిప్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో డబ్బులు డ్రాచేసుకొని వస్తుండగా అనురాగ్ యూనివర్సిటీ సమీపంలోని పోచమ్మ ఆలయం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో నవీన్ తలకు బలమైన గాయమై అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. స్థానికులు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించడంతో ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు నవీన్ మృతిచెందినట్లు ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బాలికపై లైంగికదాడి

- పోక్సో చట్టం కింద కేసు నమోదు

వికారాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): వరుసకు మామ అయిన వ్యక్తి 3వ తరగతి చదువుతున్న బాలికపై లైంగికదాడికి పాల్పడిన సంఘటన వికారాబాద్ జిల్లా పరిధిలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. జిల్లా పరిధిలోని ఓ గ్రామానికి చెందిన జంగయ్య అనే వ్యక్తి వరుసకు కోడలైన 3వ తరగతి చదువుతున్న 9సంవత్సరాల బాలికపై గురువారం లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈమేరకు బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోక్సోకేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

పరారీలో ఉన్న పోక్సో నిందితుడి అరెస్టు

ధారూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): పరారీలో ఉన్న పోక్సో కేసు నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్‌ఐ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. మండలంలోని స్టేషన్ ధారూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పెద్దగొల్ల కిష్టయ్య మద్యంమత్తులో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు విద్యార్థినుల తల్లిదండ్రులు గతేడాది డిసెంబరు 13వ తేదీన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపి పెద్ద గొల్ల కిష్టయ్యపై అదేరోజు పోలీసులు పోక్సోకేసు నమోదు చేశారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న ఆయనను వికారాబాద్‌లో పట్టుకుని న్యాయస్థానంలో ప్రవేశపెట్టి రిమాండుకు తరలించామని ఎస్‌ఐ చెప్పారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు

తాండూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికి జైలుశిక్ష పడగా, మరో 11మందికి సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహరతి శిక్ష విధించినట్లు తాండూరు పట్టణ సీఐ సంతోష్‌కుమార్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన వాహనాల తనిఖీలో మద్యం సేవించి పట్టుబడిన రాజీవ్ కాలనీకి చెందిన లారీ డ్రైవర్ మంగలి రాములుకు ఐదు రోజులు జైలు శిక్ష, రూ.1000జరిమానా, తాండూరు మండలం చెంగోల్ గ్రామానికి చెందిన నర్సింహులుకు రెండు రోజులు జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. మరోవైపు వాహనాలు నడిపిస్తున్న ఎనిమిది మంది మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులకు ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు.

లారీని ఢీకొన్న బైక్

- మహిళ, ఆమె కుమారుడికి గాయాలు

కీసర రూరల్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): బైక్ అదుపు తప్పి లారీని ఢీకొని మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శుక్రవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. కీసర మండలం రాంపల్లిదాయర గ్రామానికి చెందిన కందాడి ధనలక్ష్మి తన కుమారుడితో కలిసి బైక్‌పై అహ్మద్‌గూడ నుంచి కుషాయిగూడ వైపునకు వస్తున్నారు. ఈ క్రమంలో రాంపల్లి చౌరస్తా వద్ద బైక్ అదుపు తప్పి లారీని ఢీకొంది. దీంతో ఆమెకు, ఆమె కుమారుడికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అదుపుతప్పిన లారీ.. తప్పిన పెను ప్రమాదం

కీసర రూరల్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): నాగారం మున్సిపాలిటీ ప్రధాన రహదారిలో లారీ అదుపుతప్పింది. ఈ ఘటన శుక్రవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం రాంపల్లి నుంచి కాంక్రీట్ లోడ్‌తో కుషాయిగూడ వైపుకు ప్రయాణిస్తున్న లారీ ముందు టైర్ ఒక్కసారిగా పంచర్ అయింది. దీంతో లారీ అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని డివైడర్‌ను దాటుకుని పక్కకు దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఎదురుగా వాహనాలు రాకపోవటంతో పెను ప్రమాదం తప్పింది.

బెల్టుషాపులు నిర్వహిస్తే జైలుకే..

కులకచర్ల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తే జైలు శిక్ష తప్పదని తహసీల్దార్ మురళీధర్ అన్నారు. త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పరిగి ఎక్సైజ్ శాఖ అధికారులు మండలంలోని ముజాహిద్‌పూర్‌లో గతంలో బెల్టు షాపులు నిర్వహించిన ఎనిమిది మందిని శుక్రవారం బైండోవర్ చేశారు. గ్రామానికి చెందిన వి.నర్సింహులు, రవీందర్, రమేశ్, తిరుమలయ్య, బి.రమేశ్, నిరంజన్, అంజిలయ్య, ఎం.నర్సింహులును తహసీల్దార్ మురళీధర్ ముందు బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐ దయాసాగర్, డీటీ చంద్రశేఖర్, పీసీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కాలనీలో చోరీ

వికారాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ పరిధిలోని పోలీస్ కాలనీలో గురువారం రాత్రి చోరీ జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. కాలనీలో నివాసముంటున్న శివలింగం ఇంటికి తాళంవేసి వేరే గ్రామానికి వెళ్లాడు. ఇదే అదనుగా దుండగులు ఇంట్లో చొరబడి రెండు తులాల బంగారం ఎత్తుకెళ్లారు. ఈమధ్య కాలంలో వికారాబాద్ పట్టణంలో దుండగులు తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తున్నారు. ఇటీవల మదన్‌పల్లి సంగమేశ్వర ఆలయంలో సైతం చోరీ జరిగినట్లుగా గ్రామస్తులు తెలిపారు.

పశువుల పాకకు నిప్పు

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తులు పశువుల పాకకు నిప్పంటించారు. ఈ ఘటన మండలంలోని లింగన్‌పల్లిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మొగిలి రాములమ్మ కుటుంబ సభ్యులు భోజనం చేసి నిద్రించారు. గురువారం రాత్రి ఇంటికి ఆనుకొని ఉన్న పశువుల పాకలో మంటలు చెలరేగడంతో కుటుంబసభ్యులు అప్రమత్తమయ్యారు. మంటలను ఆర్పేలోపే పాకలోని ఓ గేదె మృత్యువాతపడింది. మరో ఐదు గేదెలు తీవ్రగాయాలపాలయ్యాయి. ఈ ఘటనతో రూ.లక్ష వరకు ఆస్థి నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నారు.

వాహనం ఢీకొని జింకకు గాయాలు



ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్‌ఎంపీ అఫ్జల్

నవాబుపేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని జింకకు గాయాలైన సంఘటన నవాబుపేట మండలంలో జరిగింది. మండలంలోని బంగారు మైసమ్మ గ్రామ సమీపంలో శుక్రవారం ఓ జింక రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. గమనించిన ఎగ్మండి గ్రామానికి చెందిన అఫ్జల్ అనే ఆర్‌ఎంపీ వైద్యుడు ప్రథమ చికిత్స నిర్వహించి వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.